## నేడు వికలాంగుల ప్రత్యేక గ్రీవెన్స్



**ప్రజాశక్తి - శ్రీకాకుళం**

ప్రతి నెలా మూడో శుక్రవారం నిర్వహిస్తున్న వికలాంగుల ప్రత్యేక గ్రీవెన్స్ స్వాభిమాన్ వినతుల స్వీకరణ కార్యక్రమం జెడ్‌పి సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహిస్తున్నట్లు వికలాంగుల శాఖ ఎడి కె.కవిత ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం పది నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించే వినతుల స్వీకరణ కార్యక్రమంలో వ్యక్తిగత, సామాజిక సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తెలియజేసేందుకు వీలుందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# పార్కుకు వెళ్లినా... పార్కింగ్ చేసినా... వాతే

- పార్కుల్లో ప్రవేశానికి, పార్కింగ్‌కు డబ్బులు
- పెద్ద మార్కెట్‌లో వాహనాల నిలుపుదలకూ ఫీజులే
- పిపిపి మోడల్ పర్యవసానాలు అవే...



**అర్బన్ ఛాలెంజింగ్ ఫండ్ (యుసిఎఫ్) పేరుతో కార్పొరేషన్లలో విలువైన స్థలాలు, మార్కెట్లతో పాటు పార్కులు, మురుగునీటి ట్రీట్‌మెంట్ ప్లాంట్ వంటి పనుల్లో తీసుకురానున్న పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ (పిపిపి) విధానం ప్రజలపై భారాలు మోపేది గానే కనిపిస్తోంది. పునర్నిర్మాణం, పునరాభివృద్ధి పేరుతో చేపట్టనున్న ప్రాజెక్టులకు అయ్యే అంచనా వ్యయం, సమకూరనున్న ఆదాయం తదితర అంశాలతో అధికారులు పంపిన ప్రతిపాదనలు ఈ విషయాన్ని తేటతెల్లం చేస్తున్నాయి. ప్రైవేట్ వ్యక్తులు, సంస్థలు ఏ లాభాపేక్ష లేకుండా ఊరకనే సేవలందించవన్న విషయం ఏ రంగం పరిశీలించినా అవగతమవుతుంది. ఉదాహరణకు శాంతినగర్ కాలనీలోని పార్కును ప్రైవేట్‌కు అప్పగించిన తర్వాత పేదలకు అందుబాటులో లేకుండా పోయింది. రాబోయే రోజుల్లోనూ పట్టణ పౌరులకు ఇదే పరిస్థితి ఎదురుకానుంది. పార్కుకు వెళ్లినా, పార్కింగ్ చేసినా డబ్బులు కట్టాల్సిన పరిస్థితి రానుంది.**

**ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి**

శ్రీకాకుళం నగరంలోని పొట్టి శ్రీరాములు పెద్ద మార్కెట్‌ను ప్రైవేట్ వ్యక్తులకు గానీ సంస్థలకు గానీ కట్టబెట్టేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ప్రస్తుతం 0.87 ఎకరాల స్థలంలో సోలార్ రూఫ్ టాప్‌తో షాపులను తిరిగి నిర్మించడం, వాణిజ్య సముదాయాల నిర్మాణం కోసం రూ.11 కోట్లు అవసరమవుతాయని అంచనాలు రూపొందించారు. ఇందులో ప్రైవేట్‌కు 50 శాతం వాటా ఇవ్వనున్నారు. దీంతో టెండర్లు దక్కించుకున్న వ్యక్తులు, సంస్థల మాటే చెల్లుబాటు కానుంది.

ప్రస్తుతం మార్కెట్‌లో రెండు అంతస్తుల్లో కలిపి 185 దుకాణాలు ఉన్నాయి. ఇందులో 69 దుకాణాలు ఖాళీగా ఉన్నాయి. వీటి ద్వారా అద్దెల రూపంలో ఏడాదికి సుమారు రూ.రెండు కోట్ల ఆదాయం వస్తోంది. టెండర్లలో ప్రైవేట్ సంస్థలే రూ.5.50 కోట్లకు దక్కించుకున్నప్పుడు అంతకంటే ఎక్కువ ఆదాయమే రాబట్టుకునే అవకాశం ఉంది. దీంతో ఇప్పుడున్న దుకాణాల అద్దెలు అమాంతంగా పెరిగే అవకాశం ఉంది. ఆయా దుకాణాల్లో ఇప్పటివరకు వ్యాపారం చేస్తున్న వారికి ఇస్తారా?, కొత్త వారికి ఇస్తారా? అనేది చూడాల్సి ఉంది. మార్కెట్‌లో తోపుడుబళ్లపై వ్యాపారం చేయనిస్తారా?, వారిని అక్కడ్నుంచి తరలిస్తారా? అనేది కూడా చూడాల్సి ఉంది. మరో వైపు పార్కింగ్ ఫీజు రూపంలో ఆదాయం రానుందని అధికారులు ప్రతిపాదించిన నేపథ్యంలో మార్కెట్ ప్రాంతంలో వాహనాల నిలుపుదల ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. అంటే పిపిపి విధానం అన్ని తరగతులపైనా తీవ్ర ప్రభావం చూపనుంది.

### ఆహ్లాదమూ ఖరీదే...

నగర ప్రజలకు ఆహ్లాదాన్ని అందించే పార్కులనూ ప్రైవేటుకు అప్పగించనున్నారు. శ్రీకాకుళం నగరంలో ప్రధానంగా గాంధీపార్కు, డైమండ్ పార్కు, అఫీషియల్ కాలనీ, ఎల్‌బిఎస్ కాలనీ, కార్గిల్ పార్కులు ఉన్నాయి. ఇప్పటివరకు పార్కుల్లోకి ఉచితంగానే ప్రవేశం కల్పిస్తున్నారు. పార్కింగ్‌కూ డబ్బులు తీసుకోవడం లేదు. రాబోయే రోజుల్లో ప్రవేశ రుసుముతో పాటు పార్కింగ్ ఫీజును వసూలు చేయనున్నారు. పూల తోటలు, పిల్లలు ఆడుకునే ప్రాంతాలు, ఫుడ్ స్టాల్స్, బోటింగ్, ఫిట్‌నెస్ స్టేషన్లు, మెరుగైన విద్యుద్దీపాలు వంటి సౌకర్యాలు కల్పించి సందర్శకులను ఆకర్షించేలా తీర్చిదిద్దనున్నారు. ప్రవేశ రుసుము, సభ్యత్వాలు, ఫుడ్ స్టాల్స్ లీజింగ్, బోటింగ్, వాణిజ్య ప్రకటనల రూపంలో ఆదాయం సమకూర్చుకోనున్నారు. శ్రీకాకుళం నగరంలో ఆయా సందర్భాల్లో ఏర్పాటు చేస్తున్న ఎగ్జిబిషన్‌ల మాదిరిగా నిర్వహణ ఉండనుంది. ఎగ్జిబిషన్‌కు వెళ్తే కనీసం ఒక కుటుంబానికి రూ.500 వరకు ఖర్చు అవుతున్న పరిస్థితి ఉంది. బయట దుకాణాల్లో అమ్మే ధరల కంటే అదనంగా విక్రయిస్తున్న పరిస్థితి నెలకొంది. ప్రవేశ రుసుమే రూ.50 వసూలు చేస్తున్నారు. దీంతో రాబోయే రోజుల్లో ఆహ్లాదమూ ఖరీదు కానుంది. పేద కుటుంబాల్లోని చిన్నారులు పార్కుల దరిదాపుల్లోకి వెళ్లే అవకాశం లేకుండా పోనుంది.

### పెరగనున్న ఆడిటోరియం అద్దెలు

శ్రీకాకుళం నగరంలో పేరొందిన బాపూజీ కళామందిరాన్ని ప్రైవేట్‌కు అప్పగించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. సోలార్ రూఫ్ టాప్‌తో పునర్నిర్మాణం, పునరాభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ఇందుకోసం రూ.మూడు కోట్లు అవసరమవుతాయని అంచనాలు రూపొందించారు. ఇందులో ప్రైవేట్‌కు 50 శాతం వాటా (రూ.1.50 కోట్లు) కల్పించనున్నారు. శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు సాంస్కృతిక కార్యక్రమాల కోసం ఎసి అయితే రూ.7,500, నాన్ ఎసి అయితే రూ.ఐదు వేలు వసూలు చేస్తున్నారు. రాజకీయ సభలు, ఇతర సదస్సులకు ఎసికి రూ.15 వేలు, నాన్ ఎసికి రూ.10 వేలు వసూలు చేస్తున్నారు. రానున్న రోజుల్లో వీటి అద్దెలూ అమాంతంగా పెరిగే అవకాశం ఉంది. ప్రజల నుంచి డబ్బులు సేకరించి సాంస్కృతిక, సంగీత, సాహిత్య సభలు నిర్వహిస్తున్న వేదికలకు ఇది భారం కానుంది.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న తేజేశ్వరరావు

# సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

### సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు

**ప్రజాశక్తి - శ్రీకాకుళం**

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను పునరుద్ధరించి, కార్మిక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈనెల 20న చేపట్టే అఖిల భారత సమ్మెను భవన నిర్మాణ కార్మికులు విజయవంతం చేయాలని కోరారు. నగరంలోని డైమండ్ పార్క్ వద్ద సమ్మె పోస్టర్లను గురువారం ఆవిష్కరించి, భవన నిర్మాణ కార్మికులకు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ చట్టం అమలు కోసం భవన నిర్మాణ యజమానుల నుంచి వసూలు చేస్తున్న సెస్ రాష్ట్ర ప్రభుత్వం వద్ద సుమారు రూ.4,300 కోట్లు ఉందన్నారు. ప్రభుత్వ ఖజానాపై భారం పడకుండా సంక్షేమ పథకాలను అమలు చేసి క్లయిమ్‌లను పరిష్కరించవచ్చన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించి, పెండింగ్ క్లయిమ్‌లను పరిష్కరిస్తామని ఎన్నికల ముందు కూటమి నాయకులు హామీనిచ్చినా, ఇంతవరకు నిలబెట్టుకోలేదన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తక్షణమే కార్మికులకు న్యాయం చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో మీనమేషాలు లెక్కిస్తోందన్నారు. భవన నిర్మాణ కార్మికులకు నష్టదాయకమైన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో ప్రభుత్వాలు పలు సందర్భాల్లో వెల్ఫేర్ బోర్డు నిధులను పక్కదారి పట్టించాయని, వాటిని తక్షణమే తిరిగి జమ చేయాలని కోరారు. అర్హులైన భవన నిర్మాణ కార్మికులకు సొంతింటి నిర్మాణానికి వెల్ఫేర్ బోర్డు ద్వారా సబ్సిడీతో కూడిన రుణం ఇవ్వాలన్నారు. ఇతర రాష్ట్రాల్లో అమలు చేస్తున్న విధంగా భవన నిర్మాణాల కార్మికులకు మెరుగైన సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల పిల్లలకు స్కాలర్‌షిప్‌లు మంజూరు చేసి, వారి అభ్యున్నతికి తోడ్పాటు అందించాలన్నారు. గత వైసిపి ప్రభుత్వం నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు కాకుండా తీసుకొచ్చిన మెమో 1214ను నేటికీ రద్దు చేయలేదన్నారు.

కేరళలో వెల్ఫేర్ బోర్డు నుంచి పెన్షన్ కోసం రూ.350 కోట్లు ఖర్చు చేస్తున్నారని, రాష్ట్రంలో భవన నిర్మాణ సంక్షేమ నిధి రూ.4,300 కోట్లు ఉన్నా కార్మికుల సంక్షేమానికి వినియోగించడం లేదని విమర్శించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ నిర్ణయాలను రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. భవన నిర్మాణ కార్మికుల క్లయిమ్‌లను పరిష్కరించకుంటే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘ పట్టణ కోశాధికారి అనుపోజు కామేశ్వరరావు, నాయకులు పి.తేజేశ్వరరావు, కె.రామారావు, బైరి చిన్నారావు, లక్ష్మణరావు, మెండ గణేష్, కె.సింహాచలం, మల్లేష్, గోపి, కె.రమణ తదితరులు పాల్గొన్నారు.

# దళారులను నమ్మి మోసపోవద్దు

**ప్రజాశక్తి- శ్రీకాకుళం**

జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయంలో ఇటీవల వెలువడిన నోటిఫికేషన్ ప్రాతిపదికన కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ పోస్టులు ల్యాబ్ టెక్నీషియన్, ఎల్‌జిఎస్ పోస్టుల భర్తీ నేపథ్యంలో దళారులను నమ్మి మోసపోవద్దని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి కె.అనిత ఒక ప్రకటనలో తెలిపారు. పారదర్శకంగా మెరిట్ ఆధారంగానే ఎంపిక ప్రక్రియ చేపడుతున్నట్లు స్పష్టం చేశారు. కార్యాలయం నుంచి గానీ దళారుల నుంచి గానీ మెరిట్ లిస్టులో ఉన్న వారికి ఎవరైనా ఫోన్లు చేస్తే అటువంటి వారి వివరాలు, ఫోన్ నంబర్లను జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి కార్యాలయానికి తెలియజేయాలని సూచించారు. ఉద్యోగ నియామకాల్లో లోపాలకు తావు లేకుండా రోస్టరు, మెరిట్ ఆధారంగానే నియామకాలు చేపడుతున్నామని తెలిపారు.

# ఈ-సెట్‌లో సత్తా చాటారు

- హేమప్రియకు రెండో ర్యాంకు
- మూడో ర్యాంకు సాధించిన భార్గవి

**ప్రజాశక్తి - పొందూరు, ఆమదాలవలస**

ప్రభుత్వం గురువారం విడుదల చేసిన ఈ-సెట్ ఫలితాల్లో జిల్లావాసులు సత్తా చాటారు. పొందూరు మండలం గోకర్ణపల్లికి చెందిన సీపాన హేమప్రియ రెండో ర్యాంకు రాగా, ఆమదాలవలస పట్టణంలోని ఐజె నాయుడు కాలనీకి చెందిన కూన భార్గవి మూడో ర్యాంకు సాధించింది. పొందూరు మండలం గోకర్ణపల్లికి చెందిన హేమప్రియ 101 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంకు సాధించింది. ఆమె తండ్రి ప్రభాకరరావు మృతి చెందగా, తల్లి జ్యోతి టైలరింగ్ చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. హేమప్రియ ఆరు నుంచి పదో తరగతి వరకు విజయనగరం జిల్లాలోని మెంటాడలో కస్తూరిబా బాలికల విద్యాలయంలో చదివి పదో తరగతిలో 550 మార్కులు పొందింది. శ్రీకాకుళం ఉమెన్స్ పాలిటెక్నికల్ కళాశాలలో అప్లైడ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజినీరింగ్ డిప్లమో పూర్తి చేసింది. డిప్లమోలో 92 శాతం మార్కులు పొందింది. ఈ-సెట్‌లో రెండో ర్యాంకును సాధించడంపై కుటుంబసభ్యులు, గ్రామస్తులు, బంధువులు అభినందనలు తెలియజేశారు.



సీపాన హేమప్రియ



కూన భార్గవి

ఆమదాలవలస పట్టణంలోని ఐజె నాయుడు కాలనీకి చెందిన కూన భార్గవి ఈసెట్ ఫలితాల్లో 109 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మూడో ర్యాంకు సాధించింది. భార్గవి శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో డి-ఫార్మసీ చదువుతోంది. భార్గవి పదో తరగతి పట్టణంలోని లక్ష్మీనగర్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో, ఇంటర్మీడియట్ టిఎస్ఆర్ జూనియర్ కళాశాలలో చదివింది. భార్గవి తండ్రి కూన నర్సింగరావు పూల వ్యాపారం చేస్తుండగా, తల్లి రమణమ్మ గృహిణి. ఈ ర్యాంకు సాధించడానికి తన భర్త రమేష్ కుమార్, అత్తామామల ప్రోత్సాహం ఉందని భార్గవి తెలిపింది. ఆమెను కుటుంబసభ్యులు, బంధువులు అభినందించారు.

# సమ్మెను జయప్రదం చేయాలి



పొందూరు : మాట్లాడుతున్న అమ్మన్నాయుడు

**పొందూరు:** కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు ఈనెల 20న నిర్వహించే అఖిల భారత సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్.అమ్మన్నాయుడు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యాన గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మిక హక్కులు కాలరాసే లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ప్రభుత్వరంగ సంస్థలు పరిరక్షించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు కార్మికులు, స్కీమ్ వర్కర్లను రెగ్యులర్ చేయాలని, పనిభారం తగ్గించాలన్నారు. అఖిల భారత సమ్మెను జయప్రదం చేసి కార్మిక ఐక్యతను చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టి.త్రినాథరావు, ఎ.రాధాకృష్ణ, బి.లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**రణస్థలం :** అఖిల భారత సమ్మెకు మద్దతుగా ఈనెల 20న మండల కేంద్రాల్లో చేపట్టే ప్రదర్శనల్లో కౌలు రైతులు, రైతులు పాల్గొనాలని ఎపి కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు వెలమల రమణ పిలుపునిచ్చారు. సమ్మెకు మద్దతుగా రణస్థలంలో కరపత్రాలను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనాల కోసం కార్మిక, కర్షకులకు ద్రోహం చేస్తోందని విమర్శించారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమగ్ర కౌలుదారీ చట్టం చేయాలన్నారు. జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. తోటపల్లి కాలువ మరమ్మతులు చేయాలని, నారాయణపురం ఆనకట్ట ఆధునీకరణ చేసి కుడి, ఎడమ కాలువల ద్వారా చివరి భూముల వరకు నీరు ఇవ్వాలని కోరారు. ఎరువులు, విత్తనాలు సబ్సిడీకి ఇవ్వాలని డిమాండ్ చేశారు.



రణస్థలం : కరపత్రాలను పంపిణీ చేస్తున్న రమణ



మాట్లాడుతున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

# ఆదాయ మార్గాలను అన్వేషించాలి

### కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

**ప్రజాశక్తి - శ్రీకాకుళం రూరల్**

పంచాయతీలు ఆదాయ మార్గాలను అన్వేషించాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సూచించారు. మండలంలోని నైర పంచాయతీలో అధికారులతో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో వ్యవసాయం పూర్తిస్థాయిలో సాగుకు రైతులకు సూచనలు, సలహాలు ఇవ్వాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. అనంతరం కలెక్టర్ పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో పారిశుధ్య పరిస్థితులను పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ అరవల రాంప్రతాప్, వంశధార ప్రాజెక్టు చైర్మన్ అరవల రవీంద్ర, డిఆర్‌డిఎ, డ్వామా పీడీలు కిరణ్ కుమార్, సుధాకరరావు, వ్యవసాయ శాఖ జెడి త్రినాథస్వామి, ఎంపిడిఒ బొడ్డేపల్లి శైలజ పాల్గొన్నారు.

# రైతుల ఆదాయ మార్గాలు పెరగాలి

### ప్రభుత్వ విప్ బెందాళం అశోక్





మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ అశోక్

**ప్రజాశక్తి - కవిటి**

రైతుల ఆదాయ మార్గాలు పెరిగినప్పుడే ఆర్థిక స్వావలంబన లభిస్తుందని, అందుకవసరమైన వనరులు, మార్గాలను ప్రభుత్వం కల్పిస్తోందని ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ అన్నారు. రైతులు, ఉద్యాన, వ్యవసాయ శాఖ, బ్యాంకు అధికారులతో సీడాప్ ఆధ్వర్యాన మండల కేంద్రంలోని కళ్యాణ మండపంలో ఒక్కరోజు శిక్షణా కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. రైతుల అనుభవాలు, సమస్యలు తెలుసుకున్న అధికారులు... ప్రభుత్వం ద్వారా అందిస్తున్న పథకాలు, రాయితీలు తదితర అంశాలను వివరించారు. అనంతరం అశోక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి రైతు కుటుంబం నుంచి ఓ వ్యాపారవేత్త రావాలనే దూరదృష్టితో ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా తొలిసారిగా ఇచ్ఛాపురం నియోజకవర్గంలో రైతుల కోసం సీడాప్ ఆధ్వర్యంలో వర్క్‌షాపు నిర్వహించడం అభినందనీయమన్నారు. కొబ్బరి, జీడి, మామిడి, పనస, అరటి వంటి ఎన్నో పంటలతో ఉద్యానవనమైన ఈ ప్రాంతం అభివృద్ధి చెందకపోవడానికి పంటలు మార్కెటింగ్ చేసుకోవడం తెలియకపోవడమేనని తెలిపారు. రైతులో ఉత్సాహం ఉంటే ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని, అది మరో పది మందికి ఉపాధి కల్పిస్తుందన్నారు. ఎవరో వస్తారు, ఏదో చేస్తారని ఎదురుచూడకుండా ముందడుగు వేస్తే, ప్రభుత్వం తరుపున అండగా నిలిచేందుకు ముందుంటానని భరోసానిచ్చారు. శిక్షణలో పాల్గొన్న వారిలో కొద్దిమంది అయినా కోల్డ్ స్టోరేజ్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్, పీచు పరిశ్రమకు సంబంధించిన యూనిట్ ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చినప్పుడే ఈ శిక్షణకు సార్థకత చేకూరుతుందని చెప్పారు. రైతులు ఆ విధంగా ఆలోచించినప్పుడే వారి ఆదాయ మార్గాలు పెరిగి భవిష్యత్‌కు బంగారు బాటలు పడతాయని దిశానిర్దేశం చేశారు. అనంతరం రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలను రైతులకు అందించారు. కార్యక్రమంలో సీడాప్ జెడిఎం రమణమూర్తి, సెంచూరియన్ డీన్ అనిల్ కుమార్, నాబార్డ్ ఎల్.డి.ఎం సూర్యకిరణ్, ఎడిఎ జగన్మోహనరావు, సర్పంచ్ పూడి లక్ష్మణరావు, బెందాళం రమేష్, పొందల కృష్ణారావు, నాలుగు మండలాల వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు, సిబ్బంది, వెలుగు ఎపిఎంలు, సీడాప్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# సబ్సిడీ రుణాలకు చిక్కులు

- పథకాలకు మోకాలడ్డుతున్న బ్యాంకర్లు
- మొండి బకాయిల జాబితాలో టిడ్కో లబ్ధిదారులు
- తలలు పట్టుకుంటున్న ఎంపిడిఒలు, కమిషనర్లు
- లక్ష్యాలను పూర్తి చేయడంలో తిప్పలు



**ప్రజాశక్తి- శ్రీకాకుళం**

గడచిన ఐదేళ్లలో బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా రుణాలు మంజూరు, సబ్సిడీ పూర్తిగా నిలుపుదల చేశారు. నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా నగదు బదిలీ చేపట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేషన్లకు బ్యాంకుల ద్వారా సబ్సిడీ, లబ్ధిదారుల వాటాతో వివిధ పథకాలను అమలు ప్రారంభించింది. ఈ ఏడాది జనవరిలో సంక్షేమ పథకాల ద్వారా రుణం పొందడానికి వీలు కల్పిస్తూ... దరఖాస్తుల స్వీకరణ మొదలైంది. అయితే రాయితీ పథకాలు ఇప్పటికీ లబ్ధిదారుల చేతికి అందడం లేదు.

కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుపేద యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో రాయితీ రుణాలు అందించాలని నిర్ణయించారు. దానికి బడ్జెట్‌లో నిధుల కేటాయింపులు సైతం పూర్తి చేశారు. ఆ రుణాలు అందుతాయని ఎంతో ఆశతో ఎదురు చూస్తున్న యువతకు ఆదిలోనే హంసపాదు ఎదురైంది. రాయితీ రుణాలకు బ్యాంకర్లు సిబిల్ స్కోర్ తప్పనిసరి చేయడంతో ఈ స్కీమ్‌లు అమలుకు అవరోధంగా మారింది.

### పరిశీలన పూర్తి

బిసి, కాపు, ఇబిసి, ఎస్‌సి కార్పొరేషన్ల ద్వారా రుణాలు అందించేందుకు జనవరిలో దరఖాస్తులు స్వీకరించారు. మండల పరిషత్, మున్సిపాలిటీలకు దరఖాస్తుల స్వీకరణ లబ్ధిదారుల ఎంపిక బాధ్యతలను అప్పగించారు. ఫిబ్రవరి, మార్చి నెలల్లో పరిశీలన పూర్తి చేసి బ్యాంకర్లకు నిర్దేశించిన లక్ష్యాల మేరకు లబ్ధిదారుల వివరాలను పంపారు. అయితే దరఖాస్తుదారుల ఆధార్ నమోదు చేయగానే ఆలబ్ధిదారునికి గతంలో ఎక్కడెక్కడ రుణాలు తీసుకున్నారు? వాటిని తిరిగి ఏ విధంగా చెల్లిస్తున్నారనే వివరాలు వెల్లడవుతున్నాయి. చెల్లింపులు సక్రమంగా లేని వారి దరఖాస్తులు బ్యాంకర్లు తిరస్కరిస్తున్నారు. ఈ సమాచారాన్ని సంబంధిత ఎంపిడిఒలు, పురపాలకశాఖ కమిషనర్లకు పంపిస్తున్నారు.

### లబ్ధిదారులకు ఇబ్బందులు

జిల్లావ్యాప్తంగా అత్యధిక శాతం కుటుంబాలు బిసి తరగతులుగానే ఉన్నాయి. వారి కోసం ప్రభుత్వం స్వయం ఉపాధి పథకాన్ని అమలు చేస్తోంది. బిసి స్వయం ఉపాది పథకం పేరుతో రూపొందించిన ఈ కార్యక్రమంలో మూడు శ్లాబ్‌లుగా ఉపాధి పథకాన్ని అమలు చేస్తున్నాం. శ్లాబ్-1 కేటగిరిలో యూనిట్ విలువ రూ.లక్షల వరకు అందించేందుకు అవకాశం కల్పించారు. ఇందులో కనిష్టంగా 50 శాతం గాని, గరిష్టంగా రూ.75 వేలు వరకు రాయితీ పొందేందుకు వీలుంది. శ్లాబ్-2లో రూ.2 నుంచి 3 లక్షల లోపు యూనిట్ ధరను నిర్ణయించారు. అందులో కనిష్టం 50 శాతం, గరిష్టం రూ.1.25 లక్షల వరకు ప్రభుత్వం రాయితీ కల్పిస్తోంది. అలాగే శ్లాబ్-3లో రూ.3 నుంచి 5 లక్షల వరకు యూనిట్ ధర నిర్ణయించారు. ఇందులో 50 శాతం కనిష్టంగా, రూ.2 లక్షలు గరిష్టంగా రాయితీ పొందవచ్చు. అలాగే బిసి అభ్యర్థులు ఫార్మసీ చదివి ఖాళీగా ఉంటే అటువంటి యువతకు జెనరిక్ మందుల దుకాణాలు కేటాయించారు. యూనిట్ విలువ రూ.8 లక్షలు కాగా, అందులో రూ.4 లక్షల రాయితీ, మరో రూ.4 లక్షల బ్యాంకు రుణం ప్రభుత్వం అందిస్తోంది.

ఇబిసి, కమ్మ, రెడ్డి, బ్రాహ్మణ, క్షత్రియ, ఆర్యవైశ్య కుటుంబాల్లో అల్పాదాయ కుటుంబాలను ఆర్థికంగా ప్రోత్సహించేందుకు ప్రభుత్వ స్వయం ఉపాధి పథకం, జెనరిక్ ఫార్మసీ ఏర్పాటుకు సాయమందిస్తోంది. బిసిల మాదిరిగానే వారికీ ప్రభుత్వం రాయితీతో పాటు బ్యాంకు రుణం ఇవ్వాలని ప్రభుత్వం భావించింది.

### మంజూరుకు సిద్ధంగా యూనిట్లు

జిల్లాలో బిసి స్వయం ఉపాధి పథకానికి శ్లాబ్-1లో 1935 యూనిట్లు, శ్లాబ్-2లో 581 యూనిట్లు, శ్లాబ్-3లో 208 యూనిట్లు లక్ష్యంగా నిర్దేశించారు. మొత్తం 2724 యూనిట్లకు గాను, రూ.51.87 కోట్లు కేటాయించారు. అలాగే జెనరిక్ ఫార్మసీ ఏర్పాటుకు 55 యూనిట్లు బిసిలకు కేటాయించారు. తద్వారా రూ.4.40 కోట్లు లక్ష్యం. అలాగే అగ్రవర్ణ అల్పాదాయ వర్గాల యువతకు స్వయం ఉపాధి పథకాలు 41 యూనిట్లు నెలకొల్పడానికి రూ.71 లక్షల నిధులు మంజూరు చేశారు. అలాగే పార్మసీలో 8 యూనిట్లకు గాను రూ.64 లక్షలు మంజూరు చేశారు.

### పట్టణ లబ్ధిదారులకు టిడ్కో కష్టాలు

గతంలో టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పట్టణ పేదల కోసం టిడ్కో ఇళ్ల నిర్మాణం చేపట్టింది. అందులో లబ్ధిదారులను ఎంపిక చేసి వారి నుంచి డిపాజిట్లు రూపంలో కొంత మొత్తాన్ని వసూలు చేసిన అధికారులు లబ్ధిదారులకు టిడ్కో రుణాలను మ్యాచింగ్ గ్రాంటుగా బ్యాంకుల నుంచి అందజేశారు. గడచిన ఐదేళ్ల పాటు టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందించడంలో జాప్యం కొనసాగింది. దీనికితోడు కొన్ని చోట్ల ఇళ్ల నిర్మానాలను నిలుపుదల చేశారు. దీంతో లబ్ధిదారులకు మాత్రం రుణాలు పొందినట్టు బ్యాంకుల్లో వారి పేర్లు నమోదై ఉన్నాయి. ఇప్పుడు కొత్తగా కార్పోరేషన్ల ద్వారా రాయితీపై రుణం పొందాలంటే అడ్డంకిగా మారుతోంది. బ్యాంకులు రుణాలు సక్రమంగా చెల్లించడం లేదనని బ్యాంకర్లు చెప్పి వారికి కొత్తగా రుణాలు ఇవ్వడానికి విముఖత వ్యక్తం చేస్తున్నారు.

### అందరికీ ఒకేసారి ఇంటర్వ్యూలు



ప్రస్తుతం నిర్దేశించిన యూనిట్లు వందల్లో ఉంటే... దరఖాస్తులు వేలల్లో వచ్చాయి. కొత్తగా మరికొన్ని వచ్చే అవకాశం ఉన్నట్టు మండలాల నుంచి అందిన సమాచారం బట్టి తెలుస్తోంది. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ మొదలైన తర్వాత బ్యాంకర్లు సైతం ఎంపిక సమయంలో హాజరవుతారు. వారి అభ్యంతరాలు ఏమైనా ఉంటే అప్పుడు ప్రస్తావించి లబ్ధిదారులతో నేరుగా మాట్లాడేందుకు వీలుంటుంది. సమస్య పరిష్కారం అయ్యేందుకు వీలుంది. ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చిన తర్వాత అందరికీ ఒకేసారి ఇంటర్వ్యూలను నిర్వహించి ఎంపిక చేసే అవకాశం ఉంది.

**- గడ్డెమ్మ, బిసి కార్పోరేషన్ ఇడి**


బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న గిరిజన సంఘం నాయకులు

## గిరిజన కుటుంబాన్ని ఆదుకోవాలి

**ప్రజాశక్తి- కొత్తూరు**

పిడుగుపాటుకు గురై మరణించిన సవర చిన్నారి కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఎక్స్‌గ్రేషియా అందించి ఆదుకోవాలని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి నిమ్మక అప్పన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల మరణించిన సవర చిన్నారి కుటుంబాన్ని గురువారం పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అప్పన్న మాట్లాడుతూ మండలంలోని అడ్డంగి పంచాయతీ దిగువ ముల్లిలుగూడకు చెందిన ఆదివాసీ గిరిజన మహిళ అవివాహిత కావడంతో కుటుంబంలోని తల్లిదండ్రులకు సంతానంలో పెద్దదిక్కు కావడంతో పనిలో చేదోడు వాదోడుగా ఉంటూ జీవనం కొనసాగించడం జరుగుతోందని, మేకలు మేతకు తీసుకుని వెళ్లి అక్కడ పిడుగు పాటుకు గురై చనిపోవడం బాధాకరమన్నారు. చిన్నారికి తమ్ముడు, చెల్లెలు ఉన్నారని ఈ కారణంగా ఉపాధి భారమంతా మిగతా కుటుంబ సభ్యులపైన పడుతుందని తక్షణమే ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో ఆదివాసీ గిరిజనులు సవర బాలరాజు, సవర చిన్న, సవర రాజ్‌కుమార్, సవర రాజారావు, సవర భాస్కరావు తదితరులు పాల్గొన్నారు.


కేకు కట్ చేస్తున్న ఎమ్మెల్యే శిరీష

## ఎమ్మెల్యే శిరీష ముందస్తు జన్మదిన వేడుకలు

**ప్రజాశక్తి- పలాస**

కాశీబుగ్గ మూడో వార్డు పరిధిలో ఎమ్మెల్యే గౌతు శిరీష ముందస్తు జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఆమకు కార్మిక సంఘాల గౌరవాధ్యక్షుడు దువ్వాడ శ్రీకాంత్ ఆధ్వర్యాన పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే శిరీష పేరున కేక్ పెట్టి కట్ చేయించి పంపిణీ చేశారు. దువ్వాడ శ్రీకాంత్ దంపతులు శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, ఎపి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు, బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎల్.కామేశ్వరరావు, గురిటి సూర్యనారాయణ, గాలి కృష్ణారావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లా శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు బి.నాగరాజు, ఎస్.నవీన్, ఎం.నరేంద్రబాబు, కె.నర్సింహ, డి.నర్సింహులు, ఎ.కృష్ణమూర్తి పాల్గొన్నారు.


పుష్పగుచ్ఛం అందిస్తున్న అధ్యాపకులు

## ప్రిన్సిపాల్ బాధ్యతల స్వీకరణ

**ప్రజాశక్తి- కవిటి**

కవిటి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా కె.సింహాచలం నాయుడు గురువారం బాధ్యతలు చేపట్టారు. విశాఖపట్నం జిల్లా హుకుంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వాణిజ్యశాస్త్ర జూనియర్ అధ్యాపకులుగా పనిచేసిన సింహాచలం నాయుడు పదోన్నతిపై కవిటి ప్రిన్సిపాల్‌గా విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగవసరం లాంటి ఉద్యోగంలో పనిచేయాలని ఆశ, ఆకాంక్ష తనను ఇక్కడి వరకు తీసుకు వచ్చాయన్నారు. అందరి సహకారంతో కళాశాల అభివృద్ధి, విద్యార్థుల ప్రగతికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా అధ్యాపకులు డాక్టర్ పేడాడ రాజేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ పిఒ జె.పాపారావు, బి.శ్రీనుబాబు, కె.కరుణశ్రీ, డి.రమేష్, బి.అంజన, కళాశాల సిబ్బంది ఆయనకు సాదర స్వాగతం పలికి సత్కరించారు.


మజ్జిగను పంపిణీ చేస్తున్న మల్లిబాబు తదితరులు

## దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం

**ప్రజాశక్తి- శ్రీకాకుళం**

ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని పట్టుశాలి సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు పాలిశెట్టి మల్లిబాబు, పట్టణ అధ్యక్షులు గుంటుకు చంద్రశేఖర్ అన్నారు. శ్రీకాకుళం నగరంలోని స్థానిక దుర్గాదేవి వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని వారు సందర్శించి పాదచారులు, వాహనచోదకులు, రిక్షా కార్మికులకు మజ్జిగ పంపిణీ చేశారు. వేసవి తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో గత పది రోజులుగా చలివేంద్రాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకుని ఈ నెలాఖరు వరకు కొనసాగిస్తామని చెప్పారు. కార్యక్రమంలో కార్యదర్శి పేకల రామకృష్ణ, ఉపాధ్యక్షులు శివరామకృష్ణ, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## దహన సంస్కారాలకు సాయంగా...

**ప్రజాశక్తి- పొందూరు**

మండలం రాపాకలో మృతి చెందిన వారిని దహనపరిచేందుకు ఏడాదికి అవసరమైన కర్రలను గ్రామానికి చెందిన జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కరరావు సాయంగా అందజేశారు. గ్రామంలో ఎవరైనా మృతి చెందితే వారిని దహన పరిచేందుకు కర్రలు కోసం గ్రామస్తులు తిరగాల్సి వచ్చేదన్నారు. ఇప్పుడు ఏడాదికి సరిపడా కర్రలను శ్మశాన వాటికలో అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా దహన సంస్కారాలకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. దహనసంస్కారాలకు ఏడాదికి అవసరమైన కర్రలను సాయంగా అందజేయడంపై గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.


కర్రలతో శంకర భాస్కరరావు తదితరులు

# స్వయం ఉపాధితో ఆర్థిక స్వావలంబన



వజ్రపుకొత్తూరు : మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిరీష

**ప్రజాశక్తి- కవిటి**

మహిళలు స్వయం ఉపాధితో ఆర్థిక స్వావలంబన సాధించాలని ప్రభుత్వ విప్, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ ఆకాంక్షించారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ల శిక్షణా కార్యక్రమాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి వ్యక్తికి ఆర్థిక పరిపుష్టిత కల్పించే దిశగా కృషి చేస్తోందని అన్నారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకుని ఉపాధి పొందాలని సూచించారు. కార్యక్రమంలో తహశీల్దార్ మురళీమోహన్, ఎంపిడిఒ కె. శ్రీనివాసరెడ్డి, ఎపిఎం గోవిందరావు, నాయకులు మణిచంద్ర ప్రకాష్, బెందాళం రమేష్, పొందల కృష్ణారావు, బార్ల చినబాబు, ఆరింగి మధు, సంతోష్ పట్నాయక్, బాసుదేవ్ రౌళో, ఆరింగి త్రివిక్రమరావు, ఆరింగి కృష్ణారావు, ప్రధాన్, బెందాలం కామరాజు పాల్గొన్నారు.

**వజ్రపుకొత్తూరు:** మహిళలు తమ కాళ్లపై తాము నిలదొక్కుకోవాలని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. వజ్రపుకొత్తూరు రైతుభరోసా కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ నిధులతో మహిళలకు టైలరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందని తెలిపారు. నియోజకవర్గంలో మొదటివిడతగా 500 మంది మహిళలకు కుట్టు శిక్షణ ఇస్తున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు సూరాడ మోహనరావు, టిడిపి నాయకులు గోవింద పాపారావు, అరసవల్లి ఉమామహేష్, కొనారి కిరణ్ కుమార్, కొల్లి రమేష్, ఎంపిడిఒ రమేష్ నాయుడు, తహశీల్దార్ సీతారామయ్య, ఉప తహశీల్దార్ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


కవిటి : మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అశోక్

**పలాస:** కాశీబుగ్గ ప్రతిభ జూనియర్ కళాశాలలో వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ ఆధ్వర్యంలో కుట్టుశిక్షణా కేంద్రాన్ని ఎమ్మెల్యే గౌతు శిరీషా ప్రారంభించారు. ఈ అవకాశాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కమిషనర్ ఎన్.రామారావు, ఎపి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబురావు, బి.సి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్.కామేశ్వరరావు, గురిటి సూర్యనారాయణ, గాలి కృష్ణారావు, కౌన్సిలర్ డి. ఆనంద్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు బి.నాగరాజు, ఎస్.నవీన్, ఎ.కృష్ణమూర్తి, ఎస్. రాంబాబు, సిహెచ్ రామకృష్ణ, కొత్త సత్యం, మురళీమోహన్, వై.మోహనరావు, ఉమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి పొదుపు నేర్చుకోవాలి

**లావేరు:** ప్రతి విద్యార్థి పొదుపు నేర్చుకోవాలని రిసోర్స్‌పర్సన్ పోస్ట్‌మాస్టర్ లక్ష్మి అన్నారు. వేసవి శిక్షణా శిబిరంలో భాగంగా గురువారం స్థానిక శాఖా గ్రంథాలయంలో పోస్టాఫీస్‌లో ఎస్‌పి, ఆర్‌డిల కోసం తెలియజేశారు. సుకన్య సమృద్ధి యోజన పథకం కోసం తెలియజేశారు. అలాగే ఎటిఎంకార్డు, ఆధార్, పాన్‌కార్డ్, ఫోన్‌పే, గూగుల్ పే కోసం విద్యార్థులకు వివరించారు. నేటి పొదిపే రేపటి భవిష్యత్ అని విద్యార్థుల తల్లిదండ్రులు కూడా విద్యార్థులతో పొదుపు చేయించాలన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి మురపాక శ్రీనివాసరావు, గ్రంథాలయ సహాయకులు టి.వీరభద్రుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సేవలకు గుర్తింపు

**కవిటి:** మండలం ప్రజాశక్తి విలేకరి పూడి సత్యనారాయణ పత్రికారంగం ద్వారా సమాజానికి అందించిన సేవలకు తగిన గుర్తింపు లభించిందని కుసుంపురం కేంద్రంగా పనిచేస్తున్న మాతృమూర్తి యువజన సేవా సంఘం సభ్యులు అన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల ఉత్తమ జర్నలిస్టుగా సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ చేతులమీదుగా ఇటీవల ఉగాది పురస్కారం అందుకున్న సత్యనారాయణను 'మాతృమూర్తి' సభ్యులు గురువారం ఆత్మీయ సత్కారం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సత్యనారాయణ భవిష్యత్‌లో కూడా ఇదే సేవా దృక్పథంతో పనిచేసి అభాగ్యులకు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో సభ్యులు మోహన్ దళాయి, అంగ సురేష్, కుర సాహు, రమేష్ తోట, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.ఆర్ గంజి సేవలు చిరస్మరణీయం

**ప్రజాశక్తి- శ్రీకాకుళం**

మాజీ సిఎం దామోదర సంజీవయ్య పేరుతో ట్రస్టును ఏర్పాటు చేసి నిరంతరాయంగా సేవలందించిన మహనీయుడు ఎస్.ఆర్ గంజి అని పలువురు వక్తలు కొనియాడారు. గురువారం స్వర్గీయ ఎస్.ఆర్.గంజి, ఎస్.సంజీవయ్య నాల్గవ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన కుమారుడు, ప్రస్తుత ట్రస్టు చైర్మన్ గంజి ఎజ్రా ఆధ్వర్యాన నగరంలోని ఖ్యాతి ఫౌండేషన్ ఆధ్వర్యాన నిర్వహిస్తున్న వృద్ధాశ్రమంలో వృద్ధులకు ఆహారంతో పాటు కొత్త బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ కొంక్యాన మురళీధర్ హాజరై మాట్లాడుతూ దళిత ఉద్యమ నాయకునిగా కాంగ్రెస్ పార్టీలో తనదైన ముద్ర వేసుకున్న నాయకుడు ఎస్.ఆర్ గంజి అని కొనాయాడారు. కార్యక్రమంలో వాకర్స్ ప్రతినిధులు శాసపు జోగినాయుడు, రాష్ట్ర ఎస్‌సి, ఎస్‌టి ఉపాధ్యాయ సంఘాల నాయకులు పోతల దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## సభ్యత్వ కార్డుల పంపిణీ

**కోటబొమ్మాళి:** కార్యకర్తల సంక్షేమానికి తెలుగు దేశం పార్టీ ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తనయుడు కృష్ణమోహన్ నాయుడు అన్నారు. మండలంలోని తాటిపర్తి లో ఇటీవల నమోదు చేసిన టిడిపి సభ్యత్వ కార్డులను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రతి కార్యకర్తకీ టిడిపి అండగా ఉంటుందని అన్నారు.

## టీం హెల్పింగ్ హ్యాండ్స్ చేయూత

**ప్రజాశక్తి- శ్రీకాకుళం**

టీం హెల్పింగ్ హ్యాండ్స్ నాలుగో వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా శ్రీకాకుళంలో శాంత అనురాగ నిలయం నందు వృద్ధులు, అనాథ పిల్లలకు ఆహారం, దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ వ్యస్థాపకులు ఎస్.రంజిత్ కుమార్, కె.పి.నాయుడు, లక్ష్మునాయుడు, గౌరీశంకర్, కె.వి.ఆర్, సాయికుమార్, అనీల్‌కుమార్‌తో పాటు వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న టీం లీడర్స్ పాల్గొన్నారు.

# ఎన్నాళ్లు నీటిలో రాకపోకలు...?

**ప్రజాశక్తి- పొందూరు**

చిన్నపాటి వర్షానికి నీరు ఎక్కువగా చేరిపోవడంతో ఆ నీటిలోనే ద్విచక్ర వాహనాలను నడుపుతూ, చిన్నారులను పైకి ఎత్తుకుని రాకపోకలు సాగిస్తున్న ఈ దృశ్యం పొందూరు మండలంలోని బొడ్డేపల్లి గ్రామం సమీపంలోని రైల్వే అండర్ పాసేజ్‌లోనిది. వర్షాకాలం వస్తే చాలు అండర్ పాసేజ్‌లో నీరు చేరిపోతుండడంతో రాకపోకలు సాగించాలంటే నానా అవస్థలు పడాల్సిందే. ఏటా ఇదే పరిస్థితి నెలకొనడంతో ఈ రహదారిలో రాకపోకలు సాగించే వాహనదారులు, ప్రజలు ఎన్నాళ్లు ఇలా ఇబ్బందులు పడాలంటూ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఈ రహదారి గుండా మండలంలోని తాడివలస, లచ్చయ్యపేట, గోకర్ణపల్లి, గోరింట, గంద్రేడు, బొడ్డేపల్లి, మొదలవలస, సింగూరు, కింతలి గ్రామాలతో పాటు, ఆమదాలవలస మండలంలోని బెలమాం, నెలిమెట్టతో పాటు, విజయనగరం జిల్లాలోని సంతకవిటి మండలంలోని పలు గ్రామాల ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. రైల్వే అండర్‌పాసేజ్‌లో చేరిన ఈ నీటిని మోటార్ల ద్వారా రైల్వే అధికారులు బయటకు పంపేందుకు ఏర్పాట్లు చేయాలని కోరుతున్నారు. ముఖ్యంగా వర్షం కురిసినప్పుడు నీరు నిలిచిపోకుండా ఈ సమస్యకు శాశ్వితంగా పరిష్కారం చూపాలంటూ ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.


నీటిలో చిన్నారులను ఎత్తుకుని తీసుకువెళ్తున్న మహిళలు

## మున్సిపాలిటీ అభివృద్ధే ధ్యేయం


సిసి రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న శిరీష

**ప్రజాశక్తి- పలాస**

పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నామని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. కాశీబుగ్గ మూడో పరిధి నెహ్రూనగర్‌లో రూ.20 లక్షల వ్యయంతో సిసిరోడ్డు, కాలువ నిర్మాణానికి గురువారం ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలువలు, రహదారుల అభివృద్ధి చేపడుతున్నామని మీరంతా వాటిని కాపాడాల్సిన భాద్యత ఉందన్నారు. పార్టీలకు అతీతంగా మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. అర్హులకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామని చెప్పారు. అనంతరం మహిళలు ఒక్కసారి గ్రామంలో కాలువలు అధ్వాన్నంగా ఉన్నాయని ఒకసారి పరిశీలించాలని కోరడంతో మున్సిపల్ చైర్మన్ బళ్ల గిరిబాబుతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో కమిషనర్ ఎన్.రామారావు, మున్సిపల్ ఎఇ కిరణ్ కుమార్, బి.సి.సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్.కామేశ్వరరావు, గురిటి సూర్యనారాయణ, గాలి కృష్ణారావు, కౌన్సిలర్లు దువ్వాడ శ్రీకాంత్, ఎస్.సోమేశ్వరరావు, వ్యవసాయ మార్కెట్‌కమిటీ చైర్మన్ మల్లా శ్రీనివాసరావు, ఎం. నరేంద్రబాబు, కృష్ణమూర్తి, కె.నర్సింహులు, దడియా నర్సింహులు, ఎస్.రాంబాబు, సార. నోములరావు, బాలకృష్ణ, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు ఎమ్మెల్యే కృతజ్ఞతలు

**పలాస :** పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీకి ఉద్దాన రక్షిత పథకం నుంచి తాగునీరు అందించేందుకు ఎదురైన అవరోధాలను అధిగమించేందుకు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వారధిలా పనిచేశారని ఎమ్మెల్యే అన్నారు. ఈ మేరకు కలెక్టరేట్‌లోని కలెక్టర్‌ను గురువారం కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గొంతు ఎండిపోతున్న పలాస- కాశీబుగ్గ జంట పట్టణాల ప్రజలకు తక్కువ సమయంలో ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా తాగునీటినందించి వేసవి ఎద్దడి నుంచి కాపాడేందుకు కలెక్టర్ చూపిన చొరవ అభినంది నీయమని కొనియాడారు. నిధులు విడుదల, పనుల పురోగతిపై నిత్యం మున్సిపల్, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులతో సమీక్షిస్తూ తమ ఆశయానికి మద్దతు నిచ్చారని పేర్కొన్నారు. ఆఫ్‌షోర్ రిజర్వాయరు నుంచి జంట పట్టణాలకు తాగునీరు అందించేంతవరకు ఉద్దానం రక్షిత పథకం నుంచి నీటి సరఫరాకు చర్యలు చేపట్టిన కలెక్టర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఆమెతో పాటు ఎపి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి విట్టల్‌రావు, ఎఎంసి చైర్మన్ మల్లా శ్రీనివాసరావు, గురిటి సూర్యనారాయణ, గాలి కృష్ణారావు, సవర రాంబాబు, సాసుమాన చంద్రమౌళి, మల్లిపెద్ది నరేంద్ర (చిన్ని), బడ్డ నాగరాజు, సప్ప నవీన్, కొత్త సత్యం పాల్గొన్నారు.


కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యే శిరీష

## ఖరీఫ్ యాక్షన్ ప్లాన్‌పై అవగాహన



నందిగాం : అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

**ప్రజాశక్తి- నందిగాం**

మండలంలోని రౌతుపురంలో ప్రకృతి వ్యవసాయంపై గ్రామస్థాయిలో ఖరీఫ్ యాక్షన్ ప్లాన్‌పై గురువారం అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయ కార్యకర్తలు లోకేష్ గోవింద ఆధ్వర్యాన ప్రకృతి వ్యవసాయ అవశ్యకత, నవధాన్యాల సాగువల్ల కలిగే ప్రయోజనాలు, ఎటిఎం మోడల్, ఎ-గ్రేడ్ మోడల్ కిచెన్ గార్డెన్ల గురించి రైతులకు, మహిళల సభ్యులకు వివరించారు. కార్యరకమంలో సర్పంచ్ ప్రతినిధి దానయ్య, విశ్రాంత పోలీస్ అధికారి వజ్జ వేణుగోపాల్, కృష్ణ, జగన్నాథం పాల్గొన్నారు.

**ఎచ్చెర్ల:** మండలంలోని ముద్దాడ గ్రామంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులను ప్రకృతి వ్యవసాయ విభాగం తరపున సన్మానించారు. ఈ సందర్భంగా డిపిఎం పూజారి సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులను గుర్తించి వాళ్లకు తగిన ప్రోత్సాహాన్ని ఇస్తూ ప్రకృతి వ్యవసాయం తరపున సన్మాన కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది నాగమణి, పిల్లాటి ధనలక్ష్మి, అంబటి ధనలక్ష్మి, సిరిపురపు ధనలక్ష్మి, అప్పల నరసయ్య పాల్గొన్నారు.


మజ్జిగ పంపిణీ చేస్తున్న జనసేన నాయకులు

## మజ్జిగ చలివేంద్రం ప్రారంభం

**ప్రజాశక్తి- రణస్థలం రూరల్**

మండలంలోని పైడిభీమవరంలో జిల్లా జనసేన కార్యదర్శి వడ్డాది శ్రీనివాసరావు సొంత నిధులతో మజ్జిగ చలివేంద్రాన్ని ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ చేతులమీదుగా గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరుగుతున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. తీవ్ర ఎండలతో ఇబ్బంది పడుతున్న ప్రయాణికులకు, స్థానిక ప్రజలను ఉద్దేశించి మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం ఇటీవల జనసేన సభ్యత్వం తీసుకున్న వారికి ఐడి కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జనసేన నాయకులు బొంతు విజయ్ కృష్ణ, దాసరి బలరాం, అల్లంపల్లి భాషా, సురేష్, రాజు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సహాయకుల తొలగింపు

**ప్రజాశక్తి- పొందూరు**

మండలం బాణాం పంచాయతీ బాపిరాజుపేట అంగన్వాడీ సహాయకులు బి.సుగణను కలెక్టర్ ఆదేశాల మేరకు విధుల నుంచి తొలగించినట్లు గురువారం సిడిపిఒ ఎస్.అనూరాధ తెలిపారు. అంగన్వాడీ సహాయకులు సుగుణ పదో తరగతి చదవకుండానే తప్పుడు ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించి ఉద్యోగంలో చేరినట్లు గ్రామానికి చెందిన సూర కిరణ్ కలెక్టర్ గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై కేంద్రంలో విచారణ చేపట్టి పదో తరగతి ధ్రువపత్రం సమర్పించాలని సుగుణను అధికారులు కోరినప్పటికీ సమర్పించకుండా తన వద్ద లేదని, ఇస్తానని, పోయిందని పొంతనలేని సమాధానాలు ఇచ్చారన్నారు. దీనిపై సమగ్ర విచారణ అనంతరం తప్పుడు పదోతరగతి ధ్రువపత్రం సమర్పించి ఉద్యోగం పొందినట్లు నిరూపణ కావడంతో తొలగించడం జరిగిందని ఆమె పేర్కొన్నారు.

## నేడు ప్రజా దర్బార్

**ప్రజాశక్తి- ఆమదాలవలస**

సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం పట్టణంలోని టిడిపి కార్యాలయం వద్ద ప్రజాదర్బార్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని టిడిపి కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 16న ఉదయం 10 గంటల నుంచి ఈ ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎమ్మెల్యే కూన రవి కుమార్ హాజరయ్యే ఈ ప్రజాదర్బార్ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ప్రజలు తమ సమస్యలపై అర్జీలు అందించవచ్చునని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## దరఖాస్తులకు ఆహ్వానం

**పలాస:** పారా లీగల్ వాలంటీర్లుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల న్యాయాధికారి సంస్థ చైర్మన్, పలాస జూనియర్ సివిల్ జడ్జి యు.మాధురి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర న్యాయ సేవాధికారి సంస్థ, జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు పారాలీగల్ వాలంటీర్లుగా నియమానికి దరఖాస్తుల ఆహ్వానిస్తున్నామని, 10వ తరగతి పాస్, 18 ఏళ్ల పూర్తయిన వారు ఎటువంటి సివిల్, క్రిమినల్ కేసుల్లో లేనివారు అర్హులు అని తెలిపారు. ఈ నియామకంలో పదవి విరమణ చేసిన కేంద్ర, రాష్ట్ర ప్రైవేటు ఉద్యోగస్తులు అర్హులని, తమతో పాటు ఒక ఫోటో, ఆధార్ జిరాక్స్‌తో పలాస కోర్టు ఆవరణలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నేడు సంఘీభావ ర్యాలీ

**పాతపట్నం:** భారతదేశంపై పిరికిపంద దెబ్బ తీసిన పాకిస్తానీలకు ఆపరేషన్ సిందూరు ద్వారా తగిన బుద్ధి చెప్పిన సైనికుల సాహసం గొప్పదని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో గురువారం విలేకరులతో మాట్లాడారు. ఆపరేషన్ సిందూరు విజయవంతంగా చేపట్టిన భారత సైనికులకు శుక్రవారం సాయంత్రం 4 గంటలకు పార్టీ కార్యాలయం నుంచి అల్‌ఆంధ్రా రోడ్ వరకు జాతీయ జెండాలు పట్టుకొని సంఘీభావ ర్యాలీ నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. పార్టీలకతీతంగా అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే గోవిందరావు


ఆందోళన చేస్తున్న బంధువులు (ఇన్‌సెట్‌లో త్రినాథరావు ఫైల్)


## మెడికవర్ వద్ద ఆందోళన

### చనిపోయిన వ్యక్తికి శస్త్రచికిత్స చేశారని ఆరోపణ

**ప్రజాశక్తి- శ్రీకాకుళం**

జిల్లాలోని రణస్థలం మండలం కొండములగాంకు చెందిన కోంద్రు త్రినాథరావు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. తలకు బలమైన గాయం కావడంతో అపస్మారక స్థితిలో కుటుంబ సభ్యులు అతన్ని నగరంలోని మెడికవర్ ఆస్పత్రిలో చేర్పించారు. తలకు బలమైన గాయం వల్ల మొదడులో రక్తం గడ్డకట్టుకు పోయిందని భావించిన వైద్యులు అతనికి బంధువుల అనుమతితో శస్త్ర చికిత్స చేపట్టారు. అయితే పరిస్థితి విషమించి బుధవారం రాత్రి ఆయన మృతి చెందినట్టు వైద్యులు వెల్లడించారు. అయితే రోడ్డు ప్రమాద సమయంలో గాయపడిన త్రినాథరావు మృతి చెందిన తర్వాత డబ్బుల కోసమే వైద్యులు ఆపరేషన్ చేశారంటూ కుటుంబ సభ్యులు ఆందోళన చేపట్టారు. గురువారం ఉదయం గ్రామస్తులు, బంధువులు ఆస్పత్రి వద్దకు చేరుకుని ఆందోళన చేపట్టడంతో ఈ ఘటన వివాదాస్పదంగా మారింది. రణస్థలం, శ్రీకాకుళం రెండో పట్టణ పోలీసులు అక్కడికి చేరుకుని మృతిని కుటుంబ సభ్యులతోను, మెడికవర్ యాజమాన్యంతోను చర్చించారు. అయితే బైక్ నడుపుతూ వ్యక్తిగత ప్రమాదంలో ఆయన మృతి చెందడం వల్ల పోలీసులు ఎంఎల్‌సి కేసు నమోదు చేసి మృతదేహాన్ని రిమ్స్‌కి పోస్టుమార్టానికి తరలించారు.

**రణస్థలం :** జె.ఆర్.పురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని కొండములగాంకు చెందిన ఫొటోగ్రాఫర్ త్రినాథరావు మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. గత నెల 30న ఫొటో ఈవెంట్స్ కోసం కోటబొమ్మాళి వెళ్లి వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో ద్వీచక్రవాహనంతో వస్తుండగా నరసన్నపేట దాటిన తరువాత జాతీయ రహదారిపై బైక్ అదుపు తప్పి డివైడర్‌ని ఢీకొని గాయపడ్డాడు. శ్రీకాకుళంలో ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషయమించి బుధవారం రాత్రి మృతి చెందారు. మృతుడికి తల్లిదండ్రులు అప్పారావు, తవుడమ్మ, సొదరుడు శ్రీను ఉన్నారు. త్రినాతరావుకు ఫొటోగ్రాఫర్‌గా మంచి పేరు ఉంది.


విలేకరులతో మాట్లాడుతున్న డిఎస్‌పి వెంకట అప్పారావు

## గంజాయి స్మగ్లర్ అవతారమెత్తిన బస్సు డ్రైవర్

### 14 కిలోల గంజాయి స్వాధీనం

**పలాస:** గుణుపూర్, బరంపురం ఉమా ఎక్స్‌ప్రెస్ బస్సు డ్రైవరుగా పనిచేస్తున్న సుజీత్ సుర్జియా మద్యానికి బానిసై కుటుంబాన్ని పెంచడానికి ఆదాయం సరిపడకపోవడంతో గంజాయి స్మగ్లరుగా అవతారం ఎత్తి పోలీసులకు పట్టుబడ్డాడు. కాశీబుగ్గ డిఎస్‌పి బి.వెంకట అప్పారావు గురువారం ఉదయం పోలీసుస్టేషన్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుర్జియకు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. డ్రైవింగ్ చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్న క్రమంలో చెడు వ్యసనాలకు బానిసై డబ్బంతా మద్యానికి ఖర్చుచేసేవాడు. ఆయన ఆదాయం ఎందుకూ సరిపడక పోవడంతో గంజాయి రవాణా ద్వారా అదనంగా ఆదాయం

## క్రైమ్ కార్నర్

సంపాదించవచ్చని భావించాడు. ఈ క్రమంలో పర్లాకిమిడి (ఒడిశా)కు చెందిన పుస్కో పొరిచా అనే వ్యక్తి పరిచయం అయ్యాడు. ఆయన గంజాయి స్మగ్లింగ్ చేస్తు ఆదాయం సంపాదించుకుంటున్నాడు. ఇతర రాష్ట్రాలకు కూడా సరకు పంపిస్తూ రెండుచేతులా సంపాదిస్తున్నాడు. ఈ విషయాన్ని సుర్జియాకు చెప్పగా గంజాయి స్మగ్లింగ్‌కు అంగీకరించాడు. 14 కిలోల గంజాయి ప్యాకెట్లును మహారాష్ట్ర పూణేలో ఉన్న జ్యోతి చవాన్‌కు అప్పగించాలని, ఇందుకుగాను రూ.20 వేలు ఇస్తామని చెప్పడంతో గంజాయి బ్యాగ్‌ను పలాస రైల్వేస్టేషన్‌కు తరలించి రైలుమార్గం ద్వారా పూనే వెళ్లడానికి బుధవారం రాత్రి సిద్ధమయ్యాడు. సాధారణ తనిఖీల్లో భాగంగా కాశీబుగ్గ సిఐ పి.సూర్యనారాయణ, ఆయన బృందం బ్యాగ్‌లు తనిఖీ చేస్తుండగా అనుమానస్పద స్థితిలో సూర్జియా ఉండడంతో ఆయన్ని ప్రశ్నించడంతో గంజాయి ప్యాకెట్లు లభ్యమయ్యాయి. నిందితున్ని వెంటనే పట్టుకొని పోలీస్టేషన్‌కు తరలించారు. ఆయనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మిగిలిన నిందితులు పుస్కో పొరిచాచ, జ్యోతి చవాన్ల కోసం గాలిస్తున్నారు. గంజాయి రవాణా చేసినా, తాగినా నేరమన్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంటుందని, ఇటీవలే గంజాయి రవాణాదారులకు 10 ఏళ్ల జైలు, రూ.2 లక్షల జరిమానా విధించిన విషయాన్ని గుర్తు చేశారు. మొత్తం గంజాయితో దొరికిన నిందితులందరికీ శిక్షలు పడతాయని హెచ్చరించారు. చెడువ్యసనాలకు బానిసై గంజాయికి అలవాటు పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## లారీ కింద పడి క్లీనర్ మృతి

**పలాస:** పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో మొగిలిపాడు సమీపంలో ఉన్న సూర్యరోడ్ వేస్ వద్ద బుధవారం రాత్రి లారీ కింద పడి క్లీనర్ బాకాడు యాదవ్ (25) మృతి చెందాడు. సుడియా నారాయణరావుకు చెందిన ట్రాన్స్‌పోర్టు కంపెనీలో జీడి పప్పును తరలించడానికి ఛత్తీసఘడ్ రాష్ట్రం నుంచి డ్రైవరుగా పనిచేస్తున్న చిరం జాల్నిషాద్, క్లీనర్ బాకాడ్ యదవులు లారీని పట్టుకొని ఈ నెల 13న వచ్చారు. 14న రాత్రి సరకులు లారీలో ఎక్కిస్తున్న క్రమంలో క్లీనర్‌కు నిద్ర రావడంతో లారీ వెనుక భాగంలో పడుకున్నారు. సరకులు లోడింగ్ చేసిన తరువాత లారీని వెనుకకు మళ్లించిన క్రమంలో నిద్రిస్తున్న విషయాన్ని గమనించక లారీ ఆయన పైనుంచి వెళ్లిపోవడంతో క్లీనర్ అక్కడకక్కడే మృతి చెందాడు. అదేరోజు రాత్రి ట్రాన్స్‌ఫోర్టు యజమాని నారాయణరావు కాశీబుగ్గ పోలీసులకు ఫిర్యాదు చేశారు. గురువారం మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం పలాస ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఎఎస్ఐ ఆనందరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు. డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు.

## రైలు కింద పడి వ్యక్తికి తీవ్ర గాయాలు

**పలాస:** పలాస రైల్వేస్టేషన్‌కు సమీ పంలో కాశీబుగ్గ ఎలొసి గేటు వద్ద గురువారం రైలు కింద పడి రంజిత్ అనేవ్యక్తి తీవ్ర గాయల పాలయ్యాడు. ఆయన కుడి కాలు పూర్తిగా తెగిపోయినట్లు రైల్వే పోలీసులు గుర్తించి ఆయనను అంబులెన్స్ ద్వారా ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించారు. క్షతగాత్రుడు కోల్‌కత్తా ప్రాంతానికి చెందిన వాడిగా అనుమానిస్తున్నారు. నాలుగు రోజుల నుంచి ఇదే ప్రాంతంలో సంచరిస్తున్నాడని, ఈ క్రమంలో రైలు ఢీకొన్నట్లు బాధితుడు చెబుతున్నాడు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.


గాయపడిన రంజిత్



# ప్రజాశక్తి

HAPPY Birthday

పలాస నియోజకవర్గ ఎమ్మెల్యే

# గౌతు శిరీష

## జన్మదినోత్సవ ప్రత్యేక అనుబంధం

Advt. Feature

శుక్రవారం 16-05-2025 శ్రీకాకుళం జిల్లా 4 పేజీలు

# ప్రతి చేనుకూ నీరు... ప్రతి చేతికీ పని

- త్వరితగతిన ఆఫ్‌షోర్ పనులు
- జీడి మద్దతు ధరకు కృషి
- పలాస నియోజకవర్గ సమగ్రాభివృద్ధి లక్ష్యం
- ఎమ్మెల్యే గౌతు శిరీష



పలాస నియోజకవర్గంలో ప్రతి చేనుకు నీరు, ప్రతి చేతికి పని కల్పించాలనే సంకల్పంతో పనిచేస్తున్నానని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. జీడి మద్దతు ధరకు కృషి చేస్తున్నానని చెప్పారు. నియోజకవర్గంలో వ్యవసాయాధారిత పరిశ్రమల స్థాపనకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఆఫ్‌షోర్ రిజర్వాయర్‌పై అసెంబ్లీలో ప్రస్తావించడంతో నిధులు విడుదలయ్యాయని, ప్రస్తుతం పనులు శరవేగంగా సాగుతున్నాయని చెప్పారు. నియోజకవర్గ సమగ్రాభివృద్ధి లక్ష్యంతో పనిచేస్తున్నానని, అందుకు ప్రజలు సహకరిస్తుండడం ఆనందంగా ఉందన్నారు. ఎమ్మెల్యే శిరీష జన్మదినాన్ని పురస్కరించుకుని 'ప్రజాశక్తి' ప్రత్యేక సంచికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు అంశాలపై మాట్లాడారు.

2వ పేజీలో...

- ప్రజాశక్తి, పలాస
























# ప్రతి చేనుకూ నీరు... ప్రతి చేతికీ పని



ప్రజాశక్తి - పలాస

పలాస నియోజకవర్గంలో ప్రతి చేసుకు నీరు, ప్రతి చేతికి పని కల్పించాలనే సంకల్పంతో పనిచేస్తున్నానని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. జీడి మద్దతు ధర అంశం కేంద్ర ప్రభుత్వ పరిధిలోని అంశమైనా, అందుకోసం కృషి చేస్తున్నానని చెప్పారు. నియోజకవర్గంలో వ్యవసాధారిత పరిశ్రమల స్థాపనకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఆఫ్‌షోర్ రిజర్వాయర్ పనుల పూర్తిపై అసెంబ్లీలో ప్రస్తావించడంతో నిధులు విడుదలయ్యాయని, ప్రస్తుతం పనులు శరవేగంగా సాగుతున్నాయని చెప్పారు. పునరావాస కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. నియోజకవర్గ సమగ్రాభివృద్ధి లక్ష్యంతో పనిచేస్తున్నానని, అందుకు ప్రజలు సహకరిస్తుండడం ఆనందంగా ఉందన్నారు. ఎమ్మెల్యే శిరీష జన్మదినాన్ని పురస్కరించుకుని 'ప్రజాశక్తి' ప్రత్యేక సంచికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు అంశాలపై మాట్లాడారు. అవి ఆమె మాటల్లోనే...

### జీడి మద్దతు ధరకు కృషి

జీడిపిక్కల మద్దతు ధర గత ప్రభుత్వ హయాంలో రూ.ఆరు వేల వరకు ఉండేది. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చాక రూ.13,500 పలుకుతోంది. జీడికి మద్దతు ధర కల్పించాలని గతేడాది నవంబరులో నిర్వహించిన అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించా. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దృష్టికి తీసుకెళ్లా. జీడికి మద్దతు ధర నిర్ణయించే అధికారం కేంద్ర ప్రభుత్వ పరిధిలోని అంశం. ఈ ప్రాంత రైతులతో కలిసి కేంద్రం దృష్టికి తీసుకెళ్లి జీడి పంటకు మెరుగైన ధర ఇప్పించాలనే ఆలోచనలో ఉన్నాం. ఈ అంశంపై కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కూడా పార్లమెంటు సమావేశాల్లో ప్రస్తావించారు.

### వ్యవసాయాధారిత పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు

జీడి పరిశోధనా కేంద్రం ఏర్పాటు ఎన్నికల హామీలోనే ఉంది. ఈ ప్రాంత ప్రజలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతోనే మందస ప్రాంతంలో 26 ఎకరాల స్థలంలో రూ.పది కోట్ల వ్యయంతో నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నాం. వ్యవసాయాధారిత పరిశ్రమల ఏర్పాటుకు మేం సిద్ధంగా ఉన్నాం. పలాసలో జీడి బోర్డు, ఇచ్ఛాపురంలో కొబ్బరి ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్‌తో సమన్వయం చేసుకుంటూ వెళ్తున్నాం. పరిశ్రమలు స్థాపించాలంటే ఆయా ప్రాంతాల ప్రజల సహకారం అవసరం.

### శరవేగంగా ఆఫ్‌షోర్ పనులు

ఆఫ్‌షోర్ రిజర్వాయర్ పనులకు సంబంధించి అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించడంతో ఒకసారి రూ.30 కోట్లు, మరోసారి రూ.90 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. ప్రస్తుతం పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఆఫ్‌షోర్‌ను పూర్తి చేసేందుకు నాతో పాటు కేంద్ర, రాష్ట్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, అచ్చెన్నాయుడు కంకణం కట్టుకున్నారు. వచ్చే జూన్, జూలై నాటికి రిజర్వాయర్‌లో నీరు నిల్వ ఉండేలా చేయాలనే సంకల్పంతో పనులు చేపడుతున్నాం. గత పాలకులు పూర్తి చేస్తామని గాలిమాటలు చెప్పారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో నా తండ్రి, మాజీ ఎమ్మెల్యే గౌతు శ్యామసుందర శివాజీ గెడ్డం దీక్ష చేపట్టి రూ.450 కోట్లు ఆఫ్‌షోర్‌కు నిధులు తెప్పించారు.

### పునరావాస కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పన

ఆఫ్‌షోర్ పునరావాస కేంద్రాల సమస్య మా దృష్టిలో ఉంది. మేం అప్పట్లో రిజర్వాయర్ కోసం స్థలాలు అప్పగించి, కాలనీలు ఏర్పాటు చేస్తున్న సమయంలో ఎన్నికలు రావడంతో ఆగిపోయాయి. గత ప్రభుత్వం గాలి కబుర్లు చెప్పిందే తప్ప చేసిందేమీ లేదు. నిర్వాసితుల ఇష్టప్రకారం మున్సిపాలిటీలో కలపాలా?, గ్రామీణ ప్రాంతాల్లోనే ఉండేలా చూడాలా అన్నది త్వరలోనే స్పష్టత తీసుకుని మౌళిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటాం. ఆర్‌డిఒ, తహశీల్దార్, నిర్వాసితులతో సమావేశం నిర్వహించి అభివృద్ధి పనులు పనులు చేపడతాం.

### లబ్ధిదారులు టిడ్కో ఇళ్లు

టిడ్కో ఇళ్లను గత ప్రభుత్వం కక్షసాధింపు చర్యలతో వదిలేసింది. కూటమి ప్రభుత్వంలో మిగిలిన పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి నారాయణకు విన్నవించాం. వచ్చే ఏడాదిలో టిడ్కో ఇళ్ల లబ్ధిదారులకు అందిస్తాం. పలాస, టెక్కలి, ఇచ్ఛాపురంలోని హుదూద్ ఇళ్ల శిథిలమై నివాసయోగ్యంగా లేవు. మూడు ప్రాంతాల్లో ఉన్న ఇళ్లను మరమ్మతులు చేపట్టాలని భావించాం. ప్రభుత్వం నుంచి రూ.90 కోట్లు విడుదలైతే మరమ్మతులు చేసి లబ్ధిదారులకు అందిస్తాం.

### యువతకు నైపుణ్య శిక్షణ

నైపుణ్య శిక్షణా కేంద్రాల ఏర్పాటు కోసం ఐటి శాఖ మంత్రి నారా లోకేష్‌కు వినతిపత్రం ఇచ్చాం. ఈ ప్రాంతంలో ఏం అవసరాలు ఉన్నాయో గుర్తించి 'పబ్లిక్, ప్రైవేటు, పీపుల్స్ భాగస్వామ్యంతో ఏజెన్సీ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

### వలసల నివారణకు చర్యలు

ఈ ప్రాంతంలో తగిన జీవనోపాధి, ఆదాయ మార్గాలు లేకపోవడం వల్ల ఇక్కడి ప్రజలు ఇతర ప్రాంతాలకు వలసలు పోతున్నారు. అభివృద్ధి జరగకుండా వలసలు ఆగిపోవాలంటే ఎలా కుదురుతుంది?. వలసలను నివారించి స్థానికంగానే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోంది. ఈ ప్రాంతానికి కార్గో ఎయిర్‌పోర్టు తెస్తున్నాం. అభివృద్ధిని అడ్డుకోవాలని తప్పుడు సంకేతాలను కొంతమంది ప్రజల్లోకి పంపిస్తున్నారు. వలసలు నివారించాలంటే ఈ ప్రాంతంలో ఉద్యోగ, ఉపాధి లభించే ఎయిర్‌పోర్టు అవసరం. గతంలో గ్రామాలు త్యాగం చేస్తేనే ఆఫ్‌షోర్ రిజర్వాయర్ పనులు జరుగుతున్నాయి. పలాసలో 120 మంది తమ స్థలాలను త్యాగం చేస్తేనే రైల్వేగేటు వద్ద ఫ్లైఓవర్ వంతెన నిర్మాణం చేసేందుకు సాధ్యమైంది. శ్రీకాకుళం జిల్లాకు విమానాశ్రయం వస్తుందని ఎవరైనా ఊహించారా?. విమానయానశాఖ మంత్రిగా కింజరాపు రామ్మోహన్ నాయుడు ఉన్నందు వల్లే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీకాకుళం జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు చేయాలనే ఆలోచన చేస్తే పలాస కేంద్రంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించవచ్చనే ఆలోచనలతోనే ముందుకు వెళ్తున్నాం. అవకాశాలు అన్నిసార్లు రావు. దాన్ని ఉపయోగించుకుని భవిష్యత్ తరాలను బాగుచేసుకుంటామా?, అలాగే ఉండిపోతామా? అన్నది ఈ ప్రాంతవాసులు తెలుసుకోవాలని కోరుతున్నా.

### ఏడాదిలోపే కొన్ని చేశా....

అధికారంలోకొచ్చిన ఏడాది కాలం లోపే నియోజకవర్గ అభివృద్ధికి కొన్ని పనులు చేశాను. అందులో ముఖ్యమైనవి రైతులకు సకాలంలో వంశధార నీరు, పట్టణ ప్రజలకు తాగునీరు అందించి మహిళల నీటి కష్టాలను తీర్చడం. గత ప్రభుత్వంలో పలాస నియోజకవర్గం నుంచి మంత్రిగా పనిచేసిన సీదిరి అప్పలరాజు ఏమైనా చేయగలిగారా?. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన రెండు నెలల్లోనే మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, వంశధార అధికారుల సమన్వయంతో వంశధార నీటిని శివారు ప్రాంతాల వరకు తెచ్చి రైతులకు అండగా నిలిచాం.ఇటీవల జిల్లాకు వచ్చిన జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు వంశధార కాలువ ఆధునీకరణ పనులు చేపట్టాలని విన్నవించాం. ఎన్నికల సమయంలో ప్రతి మహిళకు నీటిని సరఫరా చేస్తానని మాట ఇచ్చాను. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉద్దానం మంచి నీటి ప్రాజెక్టు ద్వారా పట్టణానికి నీరందించాం.

### పూడిలంక వంతెనపై ప్రత్యేక శ్రద్ధ

పూడిలంక ప్రాంతవాసుల నమ్మకమే ఈరోజు వంతెన, రోడ్డు పనులు చేపట్టేందుకు అవకాశం లభించింది. పలాస నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టిసారించారు. గత పాలకుల గాలి మాటలు, తప్పుడు ప్రకటనలతో పూడిలంకవాసుల ఆశలు అడియాశలు చేశారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో చేసిన పనులు తప్ప గత పాలకులు ఒక్క పైసా అభివృద్ధి చేయలేదు. సింగపూర్ టెక్నాలజీలో వంతెన నిర్మాణం చేస్తానని మాజీ మంత్రి అప్పలరాజు ఒక్క ఇటుక కూడా పెట్టలేదు. నేను ఎమ్మెల్యే అయ్యాక రూ.నాలుగు కోట్లు నిధులు తెప్పించగలిగాను. వచ్చే వర్షాకాలం నాటికి వంతెనను పూర్తి చేసి పూడిలంకకు అంకితం ఇస్తా.

# అభివృద్ధిపథంలో పలాస

## రూ. 514 కోట్ల వ్యయంతో పనులు ప్రారంభం



ప్రజాశక్తి- పలాస

పలాస నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే గౌతు శిరీష అభివృద్ధి పథంలో నడిపిస్తుంది. అధికారంలోకి వచ్చిన 11 నెలల్లోనే నెలల్లో రూ.514 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు చేపట్టి నియోజకవర్గ ప్రజల మన్ననలు పొందుతున్నారు. పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు, రైల్వే వంతెన, మున్సిపాలిటీకి అతి పెద్ద సమస్య తాగునీటి సమస్యని పరిష్కరించారు.

### రూ.63 లక్షలతో తాగునీటి సమస్య పరిష్కారం

పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలో నీటి సమస్యతో ఎన్నో ఏళ్లుగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి వేసవిలోనూ నీటి ఎద్దడి నివారణకు పాలకులు, అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్న సమస్య సమస్యగానే మిగిలిపోయింది. తాగునీరు కోసం ఎన్నో సందర్భాల్లో తాగునీరు సరఫరా చేయాలని మహిళలు మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేసే సందర్భాలు ఉన్నాయి. అయితే గౌతు శిరీష ఎన్నికల సమయంలో ప్రచారంలో తాగునీటి సమస్య పరిష్కారం చేయాలని మహిళలు కోరడంతో తప్పనిసరిగా పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీను కేవలం మున్సిపాలిటీకి రూ.63 లక్షల వ్యయంతో 70 వేల మంది ప్రజలకు దాహార్తి తీర్చారు.

### రూ.వంద కోట్లతో రైల్వే వంతెన నిర్మాణాలు

కాశీబుగ్గ రైల్వే వంతెన నిర్మాణాలకు 2008లో అప్పటి ఎమ్మెల్యే హనుమంతు అప్పయ్యదొర నిధులు మంజూరు చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు రైల్వే వంతెన పూర్తి కాలేదు. మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు రెండోసారి శంకుస్థాపన చేశారే తప్ప పూర్తి చేయలేదు. చివరకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్యే గౌతు శిరీష రైల్వే వంతెన సమస్యను కేంద్ర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. రైల్వే వంతెన నిర్మాణం పూర్తి చేయాలని కింజరాపు రామ్మోహన్ నాయుడుతో కలిసి డిల్లీలో ఉన్న కేంద్ర రైల్వేమంత్రిని కలవడంతో సానుకూలంగా స్పందించి మొదటి విడతగా రూ.50 కోట్లు మంజూరు చేశారు. అలాగే తాళభద్ర రైల్వే గేటు వద్ద పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ ప్రజలతో పాటు ఉద్దాన ప్రాంతాలైన పలాస, వజ్రపుకొత్తూరు మండలాల ప్రజలు నిత్యం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని కూడా కేంద్ర రైల్వేశాఖ మంత్రి దృష్టికి తీసుకు వెళ్ళడంతో తాళభద్ర రైల్వే వంతెన నిర్మాణానికి రూ.50 కోట్లు మంజూరు చేశారు. అయితే రెండు రైల్వే వంతెనలకు రూ.వంద కోట్లు కేంద్ర నిధులతో పనులు చేపట్టేందుకు అనుమతి వచ్చేలా రాంమోహన్ నాయుడు సహకారంతో గౌతు శిరీష కృషి చేశారు.

### కిడ్నీ ఆస్పత్రిలో డయాలసిస్ యూనిట్లు ఏర్పాటు

కిడ్నీ ఆస్పత్రిని గత వైసిపి ప్రభుత్వం అట్టహాసంగా ప్రారంభించారు. ప్రారంభమే చేశారు తప్ప ఎటువంటి సౌకర్యాలు, డయాలసిస్ యూనిట్లు ఏర్పాటు చేయలేదు. కిడ్నీ ఆస్పత్రిలో ఎటువంటి మౌలిక సదుపాయాలు గాని, పరికరాలు గాని లేకపోవటాన్ని అధికారంలోకి వచ్చిన ఎమ్మెల్యే గౌతు శిరీష గుర్తించారు. డయాలసిస్ రోగులకు ఇబ్బంది కలగకూడదన్న ఉద్దేశంతో అమెరికాలో ఉన్న వైద్యులతో సంప్రదించారు. అలాగే స్థానికంగా ఉన్న స్వచ్ఛంద సంస్థల ద్వారా ఒప్పించి ఎనిమిది డయాలసిస్ యూనిట్లు ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ చొరవతో మరో అయిదు డయాలసిస్ యూనిట్లు ఏర్పాటు చేసేందుకు సిద్ధం చేశారు. వీటన్నింటిని ఇటీవలే కిడ్నీ ఆస్పత్రికి చేర్పించి కేంద్ర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుతో కలిసి ఆమె డయాలసిస్ యూనిట్లు ప్రారంభించారు. దీంతో ఎంతో మంది కిడ్నీ రోగులకు సేవలు అందుతున్నాయి. అంతే కాకుండా గత ప్రభుత్వంలో ఆస్పత్రిలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఏడాది కాలంగా జీతాలు రాకపోవడంతో ఉద్యోగుల ఆవేదనను అర్థం చేసుకొని గత వైసిపి ప్రభుత్వం తప్పిదాలపై మండిపడుతునే ఉద్యోగుల జీతాలను తెప్పించడంలో సఫలీకృతులయ్యారు.

### రూ.4 కోట్లతో పూడిలంక రహదారి

వజ్రపుకొత్తూరు మండలం పూడిలంక గ్రామం అభివృద్ధికి ప్రత్యేక దృష్టిని సాధించారు ఎమ్మెల్యే గౌతు శిరీష. లంకగా ఉండే గ్రామానికి మూడు వైపుల నీరు ఒకవైపు మాత్రమే రహదారి సౌకర్యం. ఈ రహదారికి అప్పట్లో పంచాయతీరాజ్‌శాఖ మంత్రిగా ఉన్న నారా లోకేష్ చొరవతో గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించేందుకు ఏర్పాటు చేశారు. పనులు పూర్తి కాకపోవడం, వైసిపి ప్రభుత్వం





అధికారంలోకి రావడంతో ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పూడిలంక వాసులంతా తమకు గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించాలని కోరారు. జిల్లా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఇతర ప్రజా ప్రతినిధులతో కలసి పూడిలంక గ్రామానికి రూ.4 కోట్లు నిధులు విడుదలకు తన వంతుగా కృషి చేశారు. గ్రామానికి వంతెనతో పాటు రహదారి నిర్మాణం పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని ప్రకటించడంతో పూడిలంక వాసులంతా రుణపడి ఉంటామని పేర్కొంటున్నారు.

### ఆఫ్‌షోర్ రిజర్వాయర్‌కు రూ.120 కోట్లు మంజూరు

పలాస మండలం రేగులపాడు వద్ద నిర్మిస్తున్న ఆఫ్‌షోర్ రిజర్వాయరుకు ఎమ్మెల్యే గౌతు శిరీష రూ.120 కోట్లు మంజూరు చేయించారు. ఇప్పటికే పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. గత వైసిపి ప్రభుత్వంలో ఆఫ్‌షోర్ రిజర్వాయరు ఊసే ఎత్తలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్యే గౌతు శిరీష రెండు పర్యాయాలు నిర్వహించిన అసెంబ్లీ సమావేశాల్లో ఆఫ్‌షోర్ రిజర్వాయరుపై మాట్లాడారు. మొదటి విడతగా రూ.30 కోట్లు, రెండో విడతగా రూ.90 కోట్లు నిధులు మంజూరు చేయడంలో కీలకపాత్ర పోషించారు. ఇప్పటికే రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ఆఫ్‌షోర్ రిజర్వాయరు పూర్తి చేసేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. వచ్చే జూన్, జూలైలో నీటిని నిల్వ ఉంచేలా పనులు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

# ఎమ్మెల్యే గౌతు శిరీష దృశ్యమాలిక

























హార్దిక శుభాకాంక్షలు
ప్రజా సేవకు అంకితమై, నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, పలాస నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో అగ్రగామిగా నిలుపుతున్న పేదల పెన్నిధి, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష గారికి జన్మదిన శుభాకాంక్షలు.
శ్రీమతి గౌతు శిరీష గారు
ఎమ్మెల్యే, పలాస నియోజకవర్గం
అల్లుమల్లు జనార్ధనరావు
టి.డి.పి. అధ్యక్షులు
అమలకుడియా పంచాయితీ, పలాస మండలం
రంది జగన్నాథరావు
టి.డి.పి. ఉపాధ్యక్షులు
అమలకుడియా పంచాయితీ, పలాస మండలం
బుద్ద అప్పారావు
టి.డి.పి. నాయకులు,
అమలకుడియా పంచాయితీ, పలాస మండలం.
పట్టికుల్ల రాజారావు
టి.డి.పి. నాయకులు,
అమలకుడియా పంచాయితీ, పలాస మండలం.


జననేత శిరీషమ్మకు జన్మదిన శుభాకాంక్షలు
నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, అందరిచే మన్ననలు పొందిన పలాస ఎమ్మెల్యే శ్రీమతి గౌతు శిరీష గారికి జన్మదిన శుభాకాంక్షలు
శ్రీమతి గౌతు శిరీష గారు
ఎమ్మెల్యే, పలాస.
HAPPY BIRTHDAY
గాడి అఖిల్
సర్పంచ్, ఎస్.జె.పురం,
వజ్రపుకొత్తూరు మండలం.


జననేత శిరీషమ్మకు జన్మదిన శుభాకాంక్షలు
స్నేహశీలి, మృదు స్వభావి, ఎంత ఎదిగినా ఒదిగి ఉండే తత్వం, మా ప్రియతమ నాయకురాలు శ్రీమతి గౌతు శిరీష గారికి జన్మదిన శుభాకాంక్షలు
కోనారి కిరణ్‌కుమార్ యాదవ్
మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి,
కొండవూరు,
వజ్రపుకొత్తూరు మండలం
శ్రీమతి గౌతు శిరీష గారు
ఎమ్మెల్యే, పలాస.


జననేత శిరీషమ్మకు జన్మదిన శుభాకాంక్షలు
నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, అందరిచే మన్ననలు పొందిన పలాస ఎమ్మెల్యే శ్రీమతి గౌతు శిరీష గారికి జన్మదిన శుభాకాంక్షలు
శ్రీమతి గౌతు శిరీష గారు
ఎమ్మెల్యే, పలాస.
HAPPY BIRTHDAY
కొల్లి రమేష్ యాదవ్
మాజీ సర్పంచ్, మండల టిడిపి నాయకులు,
కొండవూరు, వజ్రపుకొత్తూరు మండలం.


జన్మదిన శుభాకాంక్షలు
నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, అందరిచే మన్ననలు పొందిన పలాస ఎమ్మెల్యే శ్రీమతి గౌతు శిరీష గారికి జన్మదిన శుభాకాంక్షలు
HAPPY Birthday
శ్రీమతి గౌతు శిరీష గారు
ఎమ్మెల్యే, పలాస.
డి.ప్రసాద్
బి.పాపారావు
పి.శ్రీను
కె.కామరాజు
ఎం.రామారావు
ఎం.అప్పలస్వామి
కె.అప్పలస్వామి
జె.ప్రసాద్
కె.నారాయణ
బి.వెంకటరావు
శాసనాం గ్రామస్థులు - లొద్దభద్ర పంచాయతీ, పలాస మండలం


జన్మదిన శుభాకాంక్షలు
HAPPY Birthday
శ్రీమతి గౌతు శిరీష గారు
ఎమ్మెల్యే, పలాస
ప్రజా సేవకు అంకితమై, నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, పలాస నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో అగ్రగామిగా నిలుపుతున్న పేదల పెన్నిధి, పలాస ఎమ్మెల్యే శ్రీమతి గౌతు శిరీష గారికి జన్మదిన శుభాకాంక్షలు.
కిక్కర డిల్లీరావు
తెలుగు దేశం పార్టీ నాయకులు,
బొడ్డపాడు గ్రామం, పలాస మండలం


జననేత శిరీషమ్మకు జన్మదిన శుభాకాంక్షలు
స్నేహశీలి, మృదు స్వభావి, ఎంత ఎదిగినా ఒదిగి ఉండే తత్వం, మా ప్రియతమ నాయకురాలు శ్రీమతి గౌతు శిరీష గారికి జన్మదిన శుభాకాంక్షలు
శ్రీమతి గౌతు శిరీష గారు
ఎమ్మెల్యే, పలాస.
Happy birthday
వంకల కూర్మారావు
మాజీ ఎ.ఎం.సి ఉపాధ్యక్షులు,
లొద్దభద్ర, పలాస మండలం.


జన్మదిన శుభాకాంక్షలు
ప్రజా సేవకు అంకితమై, నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, పలాస నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో అగ్రగామిగా నిలుపుతున్న పేదల పెన్నిధి, పలాస ఎమ్మెల్యే శ్రీమతి గౌతు శిరీష గారికి జన్మదిన శుభాకాంక్షలు
Happy Birthday
శ్రీమతి గౌతు శిరీష గారు
ఎమ్మెల్యే, పలాస
లాడగల కామేశ్వరరావు
టి.డి.పి రాష్ట్ర బి.సి సెల్ ప్రధాన కార్యదర్శి,
6వ వార్డు మాజీ కౌన్సిలర్,
మాజీ పట్టణ అధ్యక్షులు,
పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ
గురిటి సూర్యనారాయణ
27 వార్డు కౌన్సిలర్,
టి.డి.పి పట్టణ ఉపాధ్యక్షులు,
మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్,
పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ
సవర రాంబాబు
టి.డి.పి. ఎస్.టి. సెల్ జిల్లా అధ్యక్షులు
మాజీ కౌన్సిలర్,
పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ
కొండే నరసింహులు
మాజీ కౌన్సిలర్,
3వ వార్డు ఇన్‌చార్జి, పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ,
పద్మనాభపురం
దడియాల నరిసింహులు
టి.డి.పి.
బీ.సీ యాదవ కన్వీనర్
పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ


జననేత శిరీష అమ్మకు జన్మదిన శుభాకాంక్షలు
స్నేహశీలి, మృదు స్వభావి, ఎంత ఎదిగినా ఒదిగి ఉండే తత్వం, మా ప్రియతమ నాయకురాలు శ్రీమతి గౌతు శిరీష గారికి జన్మదిన శుభాకాంక్షలు
శ్రీమతి గౌతు శిరీష గారు
ఎమ్మెల్యే, పలాస.
Happy birthday
కంబాల రాంబాబు
కొత్తపేట,
దిబ్బవానిపేట, వజ్రపుకొత్తూరు మండలం.


ప్రియతమ నేతకు జన్మదిన శుభాకాంక్షలు
స్నేహశీలి, మృదు స్వభావి, ఎంత ఎదిగినా ఒదిగి ఉండే తత్వం,
మా ప్రియతమ నాయకురాలు శ్రీమతి గౌతు శిరీష గారికి జన్మదిన శుభాకాంక్షలు
శ్రీమతి గౌతు శిరీష గారు
ఎమ్మెల్యే, పలాస.
వరిశ తారకేశ్వరరావు
నీటిసంఘం అధ్యక్షులు,
అమలకుడియా,
పూర్ణభద్ర, పలాస మండలం.
సిల్ల విశ్వనాథం
నీటిసంఘం ఉపాధ్యక్షులు,
అమలకుడియా,
బ్రాహ్మణతర్లా, పలాస మండలం.
దట్టి భాస్కరరావు
తెలుగుదేశం పార్టీ నాయకులు,
పూర్ణభద్ర, పలాస మండలం.
మరియు నీటి సంఘం టిసిలు


జననేత శిరీషమ్మకి జన్మదిన శుభాకాంక్షలు
పలాస నియోజకవర్గం అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తూ యువతరానికి స్ఫూర్తిగా నిలిచిన మా అభిమాన నేత పలాస శాసనసభ్యులు శ్రీమతి గౌతు శిరీష గారికి జన్మదిన శుభాకాంక్షలు
రోణంకి వెంకటరమణ
8వ వార్డ్ టి.డి.పి ఇన్‌చార్జి,
నర్సిపురం, కాశీబుగ్గ
సిగటాపు ప్రకాష్‌రావు
టి.డి.పి నాయకులు
నర్సిపురం, కాశీబుగ్గ
శ్రీమతి గౌతు శిరీష గారు
ఎమ్మెల్యే, పలాస.
పూతి అనంతరావు
టీడీపి నాయకులు,
నర్సిపురం, కాశీబుగ్గ
పత్తి రమేష్
స్కూల్ కమిటీ చైర్మన్,
నర్సిపురం, కాశీబుగ్గ
డి. జగన్నాధం
టి.డి.పి నాయకులు
నర్సిపురం, కాశీబుగ్గ
సిందిరి శ్రావణ్ కుమార్
టి.డి.పి నాయకులు
నర్సిపురం, కాశీబుగ్గ


జన్మదిన శుభాకాంక్షలు
పేద, బడుగు, బలహీనవర్గాల పక్షపాతి, పలాస నియోజకవర్గం అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తూ యువతరానికి స్ఫూర్తిగా నిలిచిన మా అభిమాన నేత పలాస శాసనసభ్యులు శ్రీమతి గౌతు శిరీష గారికి జన్మదిన శుభాకాంక్షలు
శ్రీమతి గౌతు శిరీష గారు
ఎమ్మెల్యే, పలాస.
మల్లా శ్రీనివాసరావు
అధ్యక్షులు.
టి. రవిశంకర్ గుప్త
కార్యదర్శి
మల్లా సంతోష్‌కుమార్
కోశాధికారి
పలాస కాష్యూ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ - పలాస, మరియు సభ్యులు